జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం... ప్రజల కోసం
సిద్దిపేట
బుధవారం | 3 | జూన్ | 2026 | పేజీలు : 12

## తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని భావితరాలకు చాటాలి

### జిల్లా కోర్టులో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు



8 లో

# ఉద్యమకారులను మరువం



సిద్దిపేట,జూన్ 02(ప్రజాజ్యోతి): తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని భావి తరానికి అందించేందుకు మలిదశ ఉద్యమ కారులకు గుర్తింపు, గౌరవం కోసం సర్కారు సంసిద్దంగా ఉందనిరాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. అనేక రకాలుగా నష్టపోయిన ఉద్యమకారులకు ,కవులు, కళాకారులు, గుర్తింపు గౌరవాన్ని ఇచ్చేలా గుర్తింపు కమిటీ ఏర్పాటు చేశామని, తద్వారా వారిని గౌరవించుకోవడం జరుగుతుందన్నారు. మంగళవారం నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడిన తరువాత తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు సాగుతుందన్నారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి పౌరుడికి ఇందిరమ్మ జీవిత భీమా పథకం తీసుకువస్తున్నామని, ప్రతి కుటుంబానికి అండగా ఉండేలా కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామన్నారు. అదే విదంగానే రాష్ట్రంలో నూతనంగా మరో రెండులక్షల మందికి పెన్షన్లు ఇవ్వబోతున్నామన్నారు. ఇప్పటికే మొదటి దశలో ప్రభుత్వం ఒక్కో నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు నిర్మించడం జరిగిందని,రెండవ మిగతా 2లో..

త్వరలోనే గుర్తింపు, గౌరవం

సర్కారు బడుల్లో సకల సౌకర్యాలు

ధాన్యం కొనుగోలులో ఇబ్బందులు లేకుండా చర్యలు

రెండు లక్షల నూతన పెన్షన్లు షురూ

ప్రతి ఒక్కరు మొక్కను నాటి పరిరక్షించాలి

రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

---

## ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం

### జిల్లా కలెక్టర్ హైమావతి



9 లో

# రోడ్డెక్కిన రైతులు

ధాన్యం బస్తాలకు నిప్పు

లారీలు రావాలి

ధాన్యం తరలించాలి

అధికారుల కాళ్లపై పడి వేడుకున్న రైతులు

కిలోమీటర్ల మేరకు ట్రాఫిక్ జామ్



11లో..



12లో..

బంజారు కుంట, పటేల్ కుంట ప్రాంతాల్లో అక్రమంగా

## చెట్ల నరికివేత

గ్రామస్తుల ఆందోళన



10లో..

ఏఐలో ప్రత్యక్షమైన

## హరీష్ రావు

టెక్నాలజీతో వినూత్న జన్మదిన వేడుకలు

ఆకట్టుకున్న హరీష్ రావు వర్చువల్ పలకరింపు

ఆనందంలో అభిమానులు



# అమరుల యాదిలో....

## ఘనంగా రాష్ట్ర అవతరణ వేడుకలు



చిన్నకోడూరు,జూన్2, (ప్రజాజ్యోతి):- తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను మండల వ్యాప్తంగా పలు గ్రామాలు, ప్రభుత్వ కార్యా లయాలలో మంగళవారం నాడు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, అధికారులు జాతీయ పతాకాన్ని ఆ విష్కరించి తెలంగాణ ఉద్యమ అమరవీరులకు నివాళులర్పించారు. తెలం గాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల సేవ లను స్మరించుకుంటూ వారి త్యాగాలు చిరస్మరణీయమని కొనియా డారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఆయా శాఖల అధికారులు, ఆయా గ్రామాల ప్రజలు హాజరయ్యారు.

## పేదోడి గుండెచప్పుడు మాజీ మంత్రి హరీష్ రావు

### ఏఎంసీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్



గజ్వేల్ జూన్ 02 (ప్రజా జ్యోతి): పేదోడి గుండెచప్పుడు మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు అని గజ్వేల్ మాజీ ఏఎంసి చైర్మన్ మాధ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం హైదరాబాదులోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి స్వీట్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సాధనలో ముందుండి నడిపించిన నేత మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. కొట్లాడు తెచ్చుకున్న తెలంగాణ తెలంగాణ రాష్ట్ర ప్రజల కల సహకారం కోసం అహర్నిశలు విచ్చేసిన ప్రజానాయకుడు హరీష్ రావు అని అన్నారు. మంత్రిగా కాళేశ్వరం ప్రాజెక్టును అహర్నిశలు కృషిచేసి పూర్తిచేసిన ఘనుడు హరీష్ రావు అని గుర్తు చేశారు. ఆరోగ్య శాఖ మంత్రిగా పేద ప్రజలకు వైద్యం చేరవేయడంలో ఆయన కృషి ఎంతో ఉందన్నారు. బంగారు తెలంగాణ సాధనలో మాజీ మంత్రి హరీష్ రావు కృషి మరువలేనిదన్నారు. వారితోపాటు గజ్వేల్ మండల ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్ తదితరులు ఉన్నారు



# సామాజిక న్యాయమే అమరులకు నిజమైన నివాళి



సిద్ధిపేట అర్బన్ , జూన్ 02 , (ప్రజాజ్యోతి): అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా సామాజిక న్యాయం, సమాన అవ కాశాలు, ప్రజా సంక్షేమం అందేలా ప్రభుత్వాలు పనిచేయా లని బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి లింగంపల్లి యాదగిరి కోరారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సిద్దిపేటలోని రంగదాంపల్లి అమరవీరుల స్తూపం వద్ద బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అమరవీరులకు ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా నాయకులతో కలిసి మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమన్నారు. విద్యార్థులు, యువకులు, ప్రజల ఉద్యమ స్ఫూర్తి ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భ వించిందన్నారు.అనంతరం అమరవీరుల స్మారక స్థూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, వారి త్యాగాలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా అధ్యక్షులు పుల్లూరు ఉమేష్, ఉపాధ్యక్షులు ఈర్ల మల్లేశం ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి కొండనోళ్ల నరేష్, జిల్లా బీవీఎఫ్ నాయకుడు నాగరాజు, గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జి కెత్తోజి వినోద్ చారి, సిద్దిపేట అసెంబ్లీ అధ్యక్షుడు సంపత్, గజ్వేల్ నియోజకవర్గ అధ్యక్షుడు కొమ్ము చంద్రం, ఉపాధ్యక్షులు శ్రీకాంత్, కనకప్రసాద్, లింగం, ప్రశాంత్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉద్యమకారులను మరువం



మొదటి పేజీ తరువాయి.. దశలో మరో 3500 ఇంది రమ్మ ఇళ్లు ఇవ్వబోతు న్నామ న్నారు. ధాన్యం కొనుగోలు లో రైతులకు ఇబ్బందులు లేకుండా ఉండేందుకు చర్యలు తీసుకుం తామని, ఈ మేరకు త్వరలోనే వ్యవసాయ అధికారులు ,రైతు లతో సమావేశం ఏర్పాటు చేసి ముందస్తు చర్యలు తీసుకోను న్నట్లు తెలిపారు. జిల్లాలో సంవత్సరానికి లక్షా 50 వేల మెట్రిక్ టన్నుల సన్న బియ్యం అవసరం కానీ ఇక్కడ 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం పండుతుందని, ఈ దిశగా రైతులను సంసిద్ధం చేయనున్న ట్లు తెలిపారు.జీవిత కాలం ఆదాయాన్ని సమకూర్చేఅవకా శం ఉన్న ఆయిల్ ఫామ్ సాగుకు రైతులను సన్నద్ధం చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో పర్యావరణ పరిరక్షణకు ప్రతి ప్రతి ఒక్కరు ఏకకాలంలో మొక్కలు నాటేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామమని, ఈ యేడు మూడు లక్షల ఈత మొక్కలు కాలువల గట్లు ,ప్రభుత్వ స్థలాల్లో నాటడానికి ప్లాన్ చేస్తున్నామన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు సంఖ్య పెంచేలా ప్లాన్ ఆఫ్ యాక్షన్ తీసుకుంటున్నామని,జూన్ 12 న స్కూల్ లు ప్రారంభం అవుతున్నాయని అదే రోజు వారికి అవసరమైన కిట్లు అందిస్తామన్నారు. బడిబాట కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు పాల్గొనాలని,రోడ్డు ప్రమాదాల నివారణకు అరైవ్ అలైవ్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, బ్లాక్ స్పాట్ ల్లో ప్రమాదానికి గురైన వారి వాహనాలు, ఫోటోలు ఏర్పాటు చేసి అలర్ట్ చేయనున్నట్లు తెలిపారు.తెలంగాణ ఆకాంక్షల కోసం రాష్ట్రం ఏర్పడిందని.. వారి ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు.మహిళలకి ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నామని తద్వారాఆర్టీసీ ఆపరేషనల్ లాస్ నుండి లాభాల్లోకి తీసుకొచ్చామన్నారు.రోజుకు 65 లక్షల మంది ఆర్.టి.సి లో ప్రయాణం చేస్తున్నారని,35 లక్షల కిలోమీటర్లు బస్సు టైరు తిరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్ గూడూరి శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దరిపల్లి చంద్రం , ఆర్.టి.ఏ సభ్యులు లక్కరసు సూర్య వర్మ, ఆయా మునిసిపాలిటీ, మార్కెట్ కమిటీ చైర్మన్లు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

దౌల్తాబాద్, జూన్ 02 :(ప్రజా జ్యోతి) మండల వ్యాప్తంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. దౌల్తాబాద్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో అఫ్జలుదిన్ , తాసిల్దార్ కార్యాలయం వద్ద తాసిల్దార్ చంద్రశేఖర రావు, మండల వనరుల కేంద్ర వద్ద మండల విద్యాధికారి గజ్జల కనకరాజ్, మార్కెట్ కమిటీ కార్యాలయం వద్ద చైర్మన్ ఐలాపురం కనకయ్య , గ్రామపంచాయతీ వద్ద సర్పంచ్ అనురాధ రమేష్, ఐకెపి కార్యాలయం వద్ద ఏపీఎం మైపాల్ జెండా





ఆవిష్కరించారు. మండల పరిధిలోని మండల వ్యాప్తంగా గ్రామపంచాయతీల వద్ద సర్పంచులు జండా ఆవిష్కరించారు. మండల వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ అమరవీరుల త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల స్వామి ఎంపీఓ గఫర్ ఖాద్రి, ఉప సర్పంచ్ ఆది బాలకృష్ణ, తోపాటు మండల వ్యాప్తంగా గ్రామ సర్పంచులు ఉప సర్పంచ్లు ప్రజాప్రతినిధులు తదితరులు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు.







## ఆగి ఉన్న లారీని ఢీకొన్న కారు

### ఇద్దరు మృతి, ఒకరి పరిస్థితి విషమం



సిద్దిపేట అర్బన్, జూన్ 2 (ప్రజాజ్యోతి): వంద కిలోమీటర్లకు పైగా ప్రయాణం చేసి మరో మూడు నాలుగు కిలోమీటర్ల దూరం అయితే సురక్షితంగా ఇంటికి చేరి ఆనందంగా గడపాల్సిన కుటుంబం కకావికల మైంది. క్షణంలోనే రెండు ప్రాణాలు పోయాయి. మరో ఇద్దరికి తీవ్ర గాయాలు అయిన సంఘటన సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి పరిధిలో మంగళవారం చోటుచేసుకుంది. సిద్దిపేట త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ సబ్-ఇన్స్పెక్టర్ ఎస్. మల్లేశం తెలిపిన వివరాల ప్రకారం వేసవి సెలవుల నిమిత్తం రవీ చంద్రనాథ్ తన భార్య సునిత, కుమారుడు అజయ్, కోడలు అర్చన తో కలిసి మే 30వ తేదీన సిద్దిపేట నుండి భద్రాచలం వెళ్లారు. ఈనెల రెండవ తేదీన ఉదయం తిరిగి సిద్దిపేటకు ప్రయాణం అయ్యారు. మిట్టపల్లి శివారులోని రైల్వే లైన్ దగ్గరకు చేరుకోగా రహదారి పక్కన ఆగి ఉన్న లారీ (నంబర్: టి ఎస్02 యూ సి 1233) వెనుక భాగాన్ని టయోటా టైసర్ కారు (నెం. టి జి 36 ఏ1458) ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారు నడుపుతున్న రవి చంద్రనాథ్ (49), భార్య సునీత (45) తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందారు. అర్చన తలకు కుడికాలికి గాయాలు కాగా, అజయ్కు తలకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం హైదరాబాద్లోని యశోద ఆసుపత్రికి తరలించారు. మృతుడి వియ్యంకుడు అంకం ప్రకాష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. లారీ డ్రైవర్ అంబటి శ్రీకాంత్ నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల ప్రమాదం సంభవించినట్లు ఆరోపణలు ఉన్నాయని, పూర్తి వివరాలు దర్యాప్తులో వెల్లడవుతాయని పోలీసులు పేర్కొన్నారు. మృతుడు రవిచంద్ర నాథ్ సొంత గ్రామం భద్రాచలం, మణుగూరు కాగా వ్యాపారం నిమిత్తం సిద్దిపేటలో సెటిల్ అయ్యారు.

## హరీషన్నపై అభిమానానికి కళారూపం



సిద్ధిపేట, జూన్ 02 , (ప్రజాజ్యోతి): మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు జన్మదినోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ యువనేత సాయిప్రేమ్ సామల్ల వినూత్న రీతిలో తన అభిమానాన్ని వ్యక్తం చేశారు. హరీష్ రావు చిత్రపటాన్ని ఆయన రక్తం తో ప్రత్యేక కళారూపంలో రూపొందించి ఆయనపై తన అభిమానాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా సాయిప్రేమ్ మాట్లాడుతూ, హరీష్ రావు నాయకత్వం, ప్రజాసేవ పట్ల తనకు ఉన్న గౌరవం, అభిమానం తెలియజేయాలనే ఉద్దేశంతో ఈ చిత్రాన్ని రూపొందించినట్లు తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్లు దేశానికే ఆదర్శం

### దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి

### ఏల్ బంజేరుపల్లి లో సంబరంగా నూతన ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవం

తొగుట, జూన్ 02 (ప్రజాజ్యోతి): ప్రజా ప్రభుత్వంలో నిరుపేదలకు అందిస్తున్న ఇందిరమ్మ ఇండ్లు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ కొనియాడారు. మంగళవారం తొగుట మండలంలోని ఎల్ బంజర్పల్లి గ్రామంలో నూతన ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హజరైన చెరుకు శ్రీనివాస్ రెడ్డి హాజరై నూతన ఇండ్లను ప్రారంభించి లబ్దిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు గూడు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు.





రాబోయే సార్వత్రిక ఎన్నికల వరకు గుడిసెలు లేని తెలంగాణగా నిర్మించడానికి సిఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. దుబ్బాక నియోజకవర్గ లో సైతం గుడిసెలు లేని నియోజకవర్గంగా తీర్చి దిద్దుతానన్నారు. రాష్ట అవతరణ దినోత్సవం సందర్భంగా దుబ్బాక నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతున్నామని, సోనియా గాంధీ కృషి, రాహుల్ గాంధీ, మల్లిఖార్జున ఖర్గే ఆధ్వర్యం, విద్యార్థి, ఉద్యోగ, ప్రజా సంఘాలు, ఉద్యమకారుల పోరాటాల ఫలితంగా తెలంగాణ సాధించడం జరిగిందని, రాష్ట సాధన అనంతరం తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి, సర్పంచ్ నర్సింలు, నాయకులు భూపాల్ రెడ్డి, సోలిపేట ప్రసాద్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, కొంగరి నర్సింలు, పంది రాజు, కృష్ణ గౌడ్, బండారు రమేష్ గౌడ్, వడ్డే కిష్టయ్య, బెజ్జనమైన అనిల్, రాములు, చందా సత్తయ్య, ఎన్నం కొండల్ రెడ్డి,నారాయణ రెడ్డి, బిక్షగౌడ్, బక్కొల్ల నరసింహారెడ్డి, జిడిపల్లి స్వామి, భాను, గౌస్ పాషా,చిక్కుడు ఉప్పలయ్య, కొమ్మేష్, యాదయ్య ఆంజనేయులు, భాను, భాస్కర్, నందు తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ పోరాటం తోనే తెలంగాణ రాష్ట్రం సాకారం

### మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి

తొగుట, జూన్ 02 (ప్రజాజ్యోతి):జల దృశ్యంలో చిన్న ధారగా మొదలై తెలంగాణలోని సబ్బండ వర్గాలను తనలో కలుపుకొని దశాబ్దాల కలను సాకారం చేసిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండలంలోని వెంకట్రావుపేటలో సర్పంచ్ బండారు కవిత స్వామి గౌడ్ తో కలిసి పాల్గొన్నారు. తెలంగాణ తల్లి, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సాధించుకొన్న రాష్ట్రాన్ని కెసిఆర్ సకల జనుల ప్రగతి వేదికగా మార్చి బంగారు తెలంగాణగా తీర్చిదిద్దారన్నారు. తెలంగాణ రాక ముందు గుక్కెడు తాగు, సాగు నీటికోసం, కరెంటు కోసం అష్ట కష్టాలు పడ్డామని గుర్తు





చేశారు. నాడు తెలంగాణ అంటేనే వెక్కిరించిన గొంతులు, నేడు మన వెన్నంటి వచ్చేలా చేసిన ఘనత కేసీఆర్ కార్యదీక్షా దక్షతకే దక్కుతుందన్నారు. నాడు తెలంగాణ వస్తే ఎమోస్తాయో అని చెప్పిన కేసీఆర్ నిధులు, నీళ్లు, నియామకాలు అందించి తెలంగాణ సాధనకు ఫల ప్రదం చేయడం జరిగిందన్నారు. అసాధ్యం అనుకున్న గోదావరి జలాలను కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ఒడిసిపట్టి బీడు భూములను సస్యశ్యామలం చేయడం జరిగిందన్నారు. రైతు బిడ్డగా 65 వేల కోట్లు రైతు బంధు, రైతు బీమా పథకాల ద్వారా వారి ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. ఇది దేశ చరిత్రలో ఒక రికార్డు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లచోళ్ల లింగం, గ్రామ పార్టీ అధ్యక్షులు పులిగారి శివయ్య, నాయకులు డబ్బికారి పెంటోజీ, పిట్ల వెంకటేష్, జహంగీర్, ఎర్రోళ్ల చంద్రం, మిద్దె శ్రీనివాస్, కొక్కొండ సురేష్, పులిగారి నర్సింలు, పాత్కుల బాలేష్, బెజ్జనమైన నవీన్, జూపల్లి జహంగీర్, శంకరయ్య, ఎంగలి రాకేష్ వడ్డె రాములు, నాంపల్లి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు స్వీట్లు పంపిణీ

కొండపాక జూన్ 2 (ప్రజా జ్యోతి):- మండలంలోని వెలికట్ట గ్రామంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ శ్రీమతి మానస సురేందర్ రావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి, కూలీలకు బకాయి కూలి డబ్బులు త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ ఉపాధి హామీ కూలీలకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కఅఇఖి డైరెక్టర్ సురేందర్ రావు, అఞ డైరెక్టర్ పేరుగు తిరుపతి, గ్రామ ఉపసర్పంచ్ పర్శరాములు, వార్డు సభ్యులు వజ్రమణి రాజు, శ్రావణి రాజు, గంపల బాబు, కావ్య రవి, భాస్కర్, ముత్యం రావు, పంచాయతీ కార్యదర్శి రవికుమార్, పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడీ



టీచర్లు, నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



## రైతులను ఎలాంటి ఇబ్బందులకు గురి చేయొద్దు

### గోదాములను పరిశీలించి మిల్లు యజమాలతో మాట్లాడిన దేవేందర్ రెడ్డి

కొండపాక జూన్ 2 (ప్రజా జ్యోతి ):–కొండపాక మండలంలోని అన్ని గ్రామాల లోని ధాన్యాన్ని త్వరగా కొనుగోలు చేయాలని పిఏసిఎస్ చైర్మన్ మాజీ డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి మండలంలోని వివిధ మిల్లు యజమానులకు సూచించారు. మంగళవారం ఆయన కొండపాక లోని వ్యవసాయ గోదామును పరిశీలించి మిల్లు యజమానులతో మాట్లాడారు. వర్షాకాలం ప్రారంభ సమయంలో ఉన్నామని వర్షాలు పడితే రైతులు తీవ్ర నష్టానికి గురవుతారని తొందరగా కొనుగోలు చేయాలని సూచించారు. మండలంలోని సురభి, వరలక్ష్మి మిల్లు యజమానులతో ఆయన మాట్లాడారు. కొనుగోలు చేసి కొండపాకలోని గోదాంలో నిల్వ చేసుకోవాలని చెప్పారు. ఆయన వెంట పి ఎస్ ఎస్ డైరెక్టర్ సురేందర్ రావు, సీఈఓ రాజు, కనక రాములు, రామకృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



కొండపాక జూన్ 2 (ప్రజా జ్యోతి ):–తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల వ్యాప్తంగా మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకారణ ఆవిష్కరించి జాతీయగీతం తో పాటు తెలంగాణ గీతాన్ని ఆలపించారు. కొండపాక కార్యాలయాల సముదాయ భవనం ముందు తహసిల్దార్ మల్లికార్జున్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. గ్రామపంచాయతీల ముందు ఆయా గ్రామాల సర్పంచులు, వివిధ పార్టీల వారు, పాఠశాలల ముందు జాతీయ పతాకాలను ఎగురవేసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జరిపారు.

### ప్రాబ్లం సాల్వింగ్ స్కిల్స్ మెరుగుపరచుకుంటే

# విద్యార్థులకు మెరుగైన భవిష్యత్తు



### విశ్వవిద్యాలయ ఉపకులపతి డా దండ రాజిరెడ్డి

ములుగు,జూన్ 2 (ప్రజా జ్యోతి): విద్యార్థులు ప్రాబ్లం సాల్వ్ స్కిల్స్ మెరుగుపరుచుకుంటే మెరుగైన భవిష్యత్తు ఉంటుందని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయ ఉపకులపతి డా దండ రాజిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రాష్ట్ర అవతరణ దినోత్సవం కార్యక్రమాన్ని వర్సిటీ ప్రధాన కార్యాలయంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలవేసి రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించి పతాకావిష్కరణ జరిపి వందన సమర్పణ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రాబ్లం సాల్వింగ్ స్కిల్స్ తరుచుకుంటే ఎవరైనా భవిష్యత్తు ఉంటుందని,వారానికి రెండు రోజులు విద్యార్థులు క్షేత్రస్థాయిలో రైతులతో పొలాల్లో ఉండటంవల్ల పూర్తి స్థాయిలో సాగులోని మెలకువలు నేర్చుకోవచ్చు అన్నారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో నైపుణ్యత పెరుగుతుందని ,శాస్త్రవేత్తలు విద్యార్థులు గ్రామాలను దత్తత తీసుకొని అభివృద్ధి చేయడానికి కృషి చేయాలని సూచించారు.గ్రేటర్ హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లోని జిల్లాలో రైతుల తలసరి ఆదాయం ఎక్కువగా ఉండడానికి కారణం ఉద్యాన పంటల సాగేనని,రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఉద్యాన పంటలు సాగు పెంపుతో రైతుల తలసరి ఆదాయం పెరుగుతుందని రాజిరెడ్డి పేర్కొన్నారు.రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన




విశ్వవిద్యాలయ దత్తత గ్రామమైన క్షీరసాగర్ గ్రామంలో ఖరీఫ్ సాగుకు ముందు రైతుల పొలాల్లో భూసార పరీక్షలు నిర్వహించి నేలలోని బాసవరం తక్కువగా ఉన్నట్టు గుర్తించి వివరాలను ఉపకులపతి రాజిరెడ్డి ఆదేశాల మేరకు స్థానిక సర్పంచ్ కొన్యాల బాల్రెడ్డి చేతుల మీదుగా గ్రామ రైతులకు భూమి ఆరోగ్య పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో రిజిస్టర్ భగవాన్,డీన్ చిన నాయక్,వీరాంజనేయులు,సునందిని, లక్ష్మీనారాయణ,రాజశేఖర్ ,శ్రీనివాసన్ ,సైదయ్య, విజయ,బోధన,బోధనేతర మరియు విద్యార్థులు,ఔట్సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# రైతు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తాం

### దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి

### తొగుట మార్కెట్ యార్డు ఆకస్మిక తనిఖీ, కొనుగోలు ప్రక్రియపై సమీక్ష

తొగుట, జూన్ 02 (ప్రజాజ్యోతి): రైతుకు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేయడం తమ కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యత అని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి రైతులకు సూచించారు. మంగళవారం తొగుట మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేసి కొనుగోలు ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేయడానికి కట్టుబడి ఉందని తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేసి, వర్షాలు ప్రారంభం కాకముందే కొనుగోళ్లు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి వెంటనే పరిష్కరించేలా కృషి చేస్తున్నామని తెలిపారు. లారీల కొరత ఉన్నప్పటికీ కొనుగోలు ప్రక్రియకు ఎలాంటి ఆటంకం కలగకుండా అధికారులు చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని స్పష్టం చేశారు. రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన చెల్లింపులను 72 గంటల్లోనే రైతుల బ్యాంకు




ఖాతాల్లో జమ చేస్తున్నామని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని తెలిపారు. రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని శ్రీనివాస్ రెడ్డి గారు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తొగుట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి, తొగుట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొంగరి నర్సింలు, కొండల్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, భరత్ తేజ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## పలు కార్యాలయంలో జెండా ఎగరేసిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

దుబ్బాక ప్రతినిధి , జూన్ 02 (ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని దుబ్బాక పట్టణంలో నిర్వహించిన అధికారిక వేడుకల్లో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, దుబ్బాక మున్సిపల్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, గాంధీ చౌరస్తా, బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం, మరియు 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ తల్లి చిత్రపటానికి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎన్నో త్యాగాలు, ఉద్యమాలు, పోరాటాల







ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని గుర్తు చేశారు. తెలంగాణ ఆవిర్భావం కేవలం పరిపాలనా విభజన మాత్రమే కాకుండా, ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక అని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమంలో ప్రాణత్యాగాలు చేసిన అమరవీరులను స్మరించుకుంటూ వారి ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర అభివృద్ధి కొనసాగాలని ఆకాంక్షించారు. గ్రామీణాభివృద్ధి, రైతు సంక్షేమం, యువత ఉపాధి, మౌలిక వసతుల కల్పనలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు.వేడుకల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఉత్సాహంగా జరుపుకున్నారు.



## ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ పై సోషల్ మీడియా అపోహలు నమ్మవద్దు

### ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి



నంగునూరు,జూన్ 2 (ప్రజా జ్యోతి): మండల పరిధిలోని నర్మేట ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ పై సోషల్ మీడియాలో అపోహలు సృష్టించవద్దని ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి అన్నారు మంగళవారం నాడు ఫ్యాక్టరీ ఆవరణలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఫ్యాక్టరీ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో 30 సంవత్స రాలుగా ఆయిల్ ఫెడ్ ఆధ్వర్యంలో మూడు ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీలు విజయవంతంగా నడుస్తున్నాయి . అక్కడ ఫ్యాక్టరీలు గ్రామాలను ఆనుకొని ఉన్నాయి. ఏలాంటి ఆరోగ్య సమస్యలు లేవు. నర్మేట ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ అధునాతనమైన టెక్నాలజీతో నిర్మించడం జరిగింది. ఫ్యాక్టరీలో 100% ఆర్గానిక్ నేచర్ కలిగిన వ్యవసాయ ఉత్పత్తితో, కావడంతో కొంతసేపు నిల్వ ఉండడం వల్ల సహజంగా బ్యాక్టీరియా చర్యలు ప్రారంభమై కొంత ప్రత్యేకమైన వాసన గాలిలో వ్యాపించే అవకాశం ఉంటుంది. కానీ ఈ వాసన పూర్తిగా సహజసిద్ధమైన ఫ్రూట్ నుండి ఉత్పన్నమయ్యే ఆర్గానిక్ నేచర్ కలిగిన వాసన మాత్రమే. ఇది ఏ లాంటి హానికరమైన గ్యాస్ లేదా, రసాయనాల వల్ల ఏర్పడేది కాదు. ఈ ప్రాసెస్ ప్రక్రియలో ఏలాంటి హానికరమైన కెమికల్స్ ఉపయోగించబడవు. ఫ్యాక్టరీ యాజమాన్యం ఎల్లవేళలా పర్యావరణ పరిరక్షణ కాలుష్య నియంత్రణ ప్రమాణాలు ప్రభుత్వం నిబంధన కట్టుబడి పనిచేస్తూ ప్రజల ఆరోగ్యం పర్యావరణ భద్రత కు ప్రాధాన్యమిస్తుందని అన్నారు. కావున సమీప గ్రామాల ప్రజలందరూ కూడా సోషల్ మీడియాలో వచ్చిన అపోహలు నమ్మవద్దని , ఇలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్టరీ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, ఫ్యాక్టరీ ఇంచార్జ్ ప్రాణేశ్ గౌడ్, ఆయిల్ ఫామ్ ఇంజనీర్ గోపాలకృష్ణ , ఫ్యాక్టరీ అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.

## సోనియా గాంధీ కృషితోనే తెలంగాణ రాష్ట్ర సాధన

### తుక్కాపూర్ గ్రామ సర్పంచ్ చిక్కుడు కళావతి స్వామి

తొగుట, జూన్ 02 (ప్రజాజ్యోతి): సోనియా గాంధీ కృషి ఫలితంగానే అరవై ఏళ్ల తెలంగాణ స్వరాష్ట్ర కల సాకారం అయిందని తుక్కాపూర్ గ్రామ సర్పంచ్ చిక్కుడు కళావతి స్వామి తెలిపారు. రాష్ట్ర ఆవిర్భవ దినోత్సవం పురస్కరించుకొని తుక్కాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సర్పంచ్ శ్రీమతి చిక్కుడు (మాస్టి) కళావతి కళావతి స్వామి ముదిరాజ్ మంగళవారం జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా తెలంగాణ రాష్ట్ర పోరాటంలో విద్యార్థి సంఘాలు, ప్రజా, సంఘాలు, ఉద్యోగస్తులు పాల్గొని విశేష కృషి చేశారని, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే తెలంగాణ ప్రజల ఆకాంక్షను గ్రహించి కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు తన జన్మదినం సందర్భంగా తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించడం జరిగిందని, నేడు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు పట్ల సోనియా గాంధీకి రుణపడి ఉంటామన్నారు. గ్రామాన్ని అన్ని విభాగాలలో అతిశయోక్తి లేదన్నారు. అమరుల త్యాగాలు, ఉద్యమకారుల అంకితభావం, కోట్లాది





ప్రజల ఆకాంక్షలకు గౌరవం ఇస్తూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయం భారత ప్రజాస్వామ్య చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. గ్రామంలో అందరినీ సమన్వయ పరుచుకుంటూ ఏమైనా సమస్యలు ఉంటే ప్రజలందరి సహకారంతో ముందుకు వెళ్దామని హామీ ఇచ్చారు. అంతే కాకుండా గ్రామంలోని ప్రతి పౌరులు మన గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బోయిని కవిత బాలరాజు ముదిరాజ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి నర్సింగరావు, పాలకవర్గ సభ్యులు, బోయిని పద్మ లక్ష్మణ్ ముదిరాజ్, చిక్కుడు సాయిరాజ్ ముదిరాజ్, గౌడుగు శ్రీశైలం ముదిరాజ్, లింగాల మహేష్, సింధు మహేష్, మహమ్మద్ మౌలానా గోరిమియా, ఇందిరమ్మ కమిటీ మెంబరు చిక్కుడు గోపాల్, అంగన్వాడి టీచర్ లు గజ్జల రేఖ, దూలం రేణుక, ఆశా వర్కర్ చిక్కుడు స్వరూప, మహిళా సంఘం అధ్యక్షురాలు బరేంకల శోభరాణి, సిఏ లింగాల భవాని, కారోబార్ వుల్లెంగల యాదగిరి ముదిరాజ్, గ్రామ పంచాయతీ సిబ్బంది లింగాల స్వామి, లింగాల సాయిలు, లింగాల కనకవ్వ, తదితరులు పాల్గొన్నవారు.

## కారు ఢీకొని వాహనం వ్యక్తి మృతి

కొండపాక జూన్ 2 (ప్రజా జ్యోతి):– గుర్తుతెలియని కారుఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన మండల పరిధిలోని కొడకండ్ల లో బుధవారం చోటు చేసుకుంది, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలానికి చెందిన అచ్చంగారి కృష్ణ (24 )కొడకండ్ల గ్రామానికి చెందిన బందెల కరుణాకర్ ను పని నిమిత్తంకలవడానికి గ్రామానికి వచ్చాడు, రామచంద్రపురం బస్టాండ్ నుండి కొడకండ్ల 400 కె వి సబ్ స్టేషన్ వైపు రోడ్డు దాటుతున్న క్రమంలో హైదరాబాద్ నుండి కరీంనగర్ వెళ్తున్న కారు



డ్రైవర్ అతివేగంతో కృష్ణను ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతిచెందాడు, స్థానికులు పోలీసులకు, 108 సిబ్బందికి సమాచారం అందిస్తారు, దీంతో పోలీసులు,108 సిబ్బంది పైలెట్ భాను ప్రసాద్,ఈఎంటి రాజు ఘటన స్థలానికి చేరుకొని కృష్ణ మృతదేహాన్ని గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు, కుకునూరు పల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

**ములుగు మండలంలో ఘనంగా**

**రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు**



ములుగు,జూన్ 2 (ప్రజా జ్యోతి)ములుగు మండలంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం తహసిల్దార్,ఎంపీడీవో పోలీస్ స్టేషన్ తో పాటు ఆయా గ్రామ పంచాయతీ,ప్రభుత్వ కార్యాలయాల ముందు జాతీయ జెండాను ఆవిష్కరించి వందన సమర్పణ గావించి ఘనంగా నిర్వహించారు. తహసిల్దార్ కార్యాలయం ముందు తహసిల్దార్ రవీందర్ రెడ్డి,ఎంపీడీవో కార్యాలయం ముందు ఎంపీడీవో మేరీ స్వర్ణలత,పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై రఘుపతి ఆయా కార్యాలయాల ముందు అధికారులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

**మల్టీ పర్పస్ వర్కర్లకు నూతన దుస్తుల పంపిణీ**

**అందె సర్పంచ్ యాదగిరి**




మిరుదొడ్డి, జూన్ 2, (ప్రజాజ్యోతి): తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని అందే గ్రామంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో మంగళవారం గ్రామ మల్టీ పర్పస్ వర్కర్లకు నూతన దుస్తులను అందజేశారు. గ్రామ సర్పంచ్ యాదగిరి మరియు పాలకవర్గ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో గ్రామ అభివృద్ధిలో మల్టీ పర్పస్ వర్కర్ల సేవలను కొనియాడుతూ వారిని సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ యాదగిరి మాట్లాడుతూ గ్రామ పరిశుభ్రత, పారిశుధ్య నిర్వహణ, ప్రజా సేవల అమలులో మల్టీ పర్పస్ వర్కర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. వారి సేవలను గుర్తిస్తూ తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా నూతన దుస్తులను అందించడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు, పాలకవర్గ సభ్యులు, యువకులు మరియు గ్రామస్తులు పాల్గొని మల్టీ పర్పస్ వర్కర్లను అభినందించారు. తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను గ్రామంలో ఘనంగా నిర్వహించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మల్టీ పర్పస్ వర్కర్కు నూతన దుస్తులను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ ప్రజల సహకారంతో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం సంతోషకరమని గ్రామ పెద్దలు పేర్కొన్నారు.




# ప్రత్యేక గుర్తింపుతో పని చేయాలి

**మూస ధోరణి కాకుండా వినూత్నంగా పనిచేయండి**

**పంట వైవిధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి**

**జిల్లా అధికారులతో మంత్రి పొన్నం సమీక్ష సమావేశం**



సిద్ధిపేట, జూన్ 02 , (ప్రజాజ్యోతి): ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు సమర్థవంతంగా చేరవేసి, విధి నిర్వహణలో ప్రత్యేక గుర్తింపు పొందేలా అధికారులు పనిచేయాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు.మంగళవారం ఐడీఓసీలోని స్టేట్ చాంబర్లో జిల్లా కలెక్టర్ కె. హైమావతి, పోలీస్ కమిషనర్ సాధన రష్మీ పెరుమాల్తో కలిసి వివిధ శాఖల జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మంత్రి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేద ప్రజల అభ్యున్నతే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో ప్రతి లబ్ధిదారునికి చేరేలా అధికారులు కృషి చేయాలన్నారు. శాఖలకు కేటాయించిన పనులను కేవలం విధి నిర్వహణగా కాకుండా సృజనాత్మకతతో, వినూత్నంగా అమలు చేసి ప్రత్యేక గుర్తింపు సాధించాలని సూచించారు.వర్షాకాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో వన మహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించి, విస్తృత స్థాయిలో మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించేలా కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. వ్యవసాయ రంగంలో పంట వైవిధ్యానికి ప్రాధాన్యం ఇవ్వాలని, వ్యవసాయ విస్తరణ అధికారుల ద్వారా రైతులకు అవగాహన కల్పించి వరికి ప్రత్యామ్నాయంగా పప్పుధాన్యాలు, నూనెగింజలు, ఇతర వాణిజ్య పంటల సాగుకు ప్రోత్సహించాలని సూచించారు. జిల్లాకు సుమారు 1.50 లక్షల మెట్రిక్ టన్నుల సన్నబియ్యం అవసరముండగా ప్రస్తుతం 50 వేల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి మాత్రమే జరుగుతోంద న్నారు. అదనంగా లక్ష మెట్రిక్ టన్నుల సన్న ధాన్యం ఉత్పత్తి లక్ష్యంగా రైతులను చైతన్యపరిచి, అవసరమైన విత్తనాలను అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు.ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతున్న విషయాన్ని ప్రజలకు వివరించి, 'బడిబాట' కార్యక్రమం ద్వారా విద్యార్థుల చేరికలను పెంచాలని చెప్పారు. ఉపాధి హామీ పథకం కింద వ్యవసాయ భూముల్లో ఇంకుడు గుంతల నిర్మాణాన్ని ప్రోత్సహించాలని సూచించారు. కొత్తగా ఏర్పడిన మండలాల్లో ప్రభుత్వ కార్యాలయ భవనాల నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, తాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.జిల్లాలో నిర్వహించే అన్ని ప్రభుత్వ కార్యక్రమాలు, వేడుకల్లో ప్రతి శాఖ అధికారి, సిబ్బంది చురుకుగా పాల్గొని విజయవంతం చేయాలని మంత్రి సూచించారు.సమావేశంలో అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్, జిల్లా అటవీ శాఖ అధికారి, ఆర్డీవోలు, అదనపు డీసీపీ, ఏసీపీలు, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఆయా పార్టీల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ

**సంబరాలు నిర్వహించుకున్న ఆయా పార్టీ నాయకులు**

దుబ్బాక ప్రతినిధి జూన్ 02 (ప్రజా జ్యోతి): ఆయా పార్టీ ల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఘనంగా ఎగరవేశారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ అధ్యక్షులు నర్మేట యేసు రెడ్డి, బిజెపి పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ అధ్యక్షుడు దొర గొల్ల శ్రీకాంత్ యాదవ్, మరియు వ్యవసాయ శాఖ మార్కెట్ కార్యాలయం వద్ద చైర్మన్ కొంగర రవి జాతీయ జెండా ఎగరవేసి తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి సంబరాలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... ఎంతోమంది అమరుల త్యాగ ఫలితంతో సాధించుకున్న తెలంగాణలో ఇంకా నిరుపేద బతుకులు మారడం లేదన్నారు. బంగారు తెలంగాణ ఏర్పాటు అయినాడే నిజమైన ప్రజలకు మంచి భవిష్యత్తు లభిస్తుందన్నరు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పార్టీలకు అదేవిధంగా ప్రతి ఒక్కరు పాల్గొని జాతీయ జెండాను ఎగరవేయడం చాలా సంతోషకరంగా ఉందని పలువురు సంతోషం వ్యక్తం చేశారు.







# సమన్వయంతో గ్రామసభలు విజయవంతంగా నిర్వహించాలి





సిద్ధిపేట, జూన్ 02 , (ప్రజాజ్యోతి): జిల్లాలోని 508 గ్రామాల్లో ప్రజలు, ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో ప్రత్యేక గ్రామసభలను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధికారులను ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు జిల్లా అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లో ప్రత్యేక గ్రామసభలు, ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం, వానాకాలం కార్యాచరణ ప్రణాళిక, విపత్తుల నిర్వహణ తదితర అంశాలపై మార్గనిర్దేశం చేశారు. అనంతరం కలెక్టర్ జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జూన్ 4, 6, 8, 10 తేదీల్లో జిల్లాలోని అన్ని గ్రామాల్లో ప్రత్యేక గ్రామసభలు నిర్వహించాలన్నారు.

**508 గ్రామాల్లో ప్రత్యేక గ్రామసభలు నిర్వహించాలి**

**వర్షాకాల సన్నద్ధతపై అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాలి**

**జిల్లా కలెక్టర్ హైమావతి**

గ్రామాల వారీగా తేదీల జాబితా రూపొందించి, ముందస్తుగా ఎజెండా సిద్ధం చేసి అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పట్టణ ప్రాంతాల్లో వార్డు సభలను కూడా నిర్వహించాలని ఆదేశించారు.గ్రామసభల ద్వారా వర్షాకాల ప్రణాళిక, పంటల మార్పిడి, సన్నబియ్యం సాగు, వ్యవసాయంలో ఆధునిక సాంకేతిక విధానాలపై రైతులకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. హార్టికల్చర్, వ్యవసాయ శాఖలు డ్రిప్ ఇరిగేషన్ను ప్రోత్సహిస్తూ నీటి పొదుపు సాగు పద్ధతులపై రైతులను చైతన్యపరచాలని సూచించారు.వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రమాదకర స్థితిలో ఉన్న బలహీన గృహాలను గుర్తించి అవసరమైతే ఆయా కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల ప్రజల భద్రత కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని సూచించారు.పట్టణాలు, గ్రామాల్లో మురుగు కాలువలను పూర్తిగా శుభ్రపరచి వర్షపు నీరు సాఫీగా వెళ్లేలా చూడాలని, దోమల నివారణకు ఫాగింగ్ కార్యక్రమాలు చేపట్టాలని, తాగునీటి ట్యాంకులకు క్లోరినేషన్ నిర్వహించి ప్రజలకు పరిశుభ్రమైన నీరు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖలకు సూచించారు.ఇరిగేషన్ ప్రాజెక్టులు, కాలువలు, చెరువులు తదితర నీటి వనరుల వద్ద లీకేజీలు



లేకుండా మరమ్మతులు చేపట్టాలని, విద్యుత్ శాఖ అధికారులు లూజ్ వైర్లు, దెబ్బతిన్న ట్రాన్స్ఫార్మర్లను వెంటనే మరమ్మతు చేసి విద్యుత్ ప్రమాదాలు నివారించాలని ఆదేశించారు.జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులతో అవగాహన ర్యాలీలు నిర్వహించాలని, వనమహోత్సవంలో భాగంగా జిల్లావ్యాప్తంగా విస్తృత స్థాయిలో మొక్కలు నాటి వాటి సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని కలెక్టర్ అన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన కార్యక్రమాల అమలులో అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ హైమావతి సూచించారు.ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ సాధన రష్మీ పెరుమాళ్, అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్, జిల్లా అటవీశాఖ అధికారి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## ఇంద్రమ్మ గృహాలను ప్రారంభించిన సర్పంచ్ వీరమ్మ స్వాతి స్వామి



దౌల్తాబాద్, జూన్ 02: ( ప్రజా జ్యోతి ) ఇందిరమ్మ నూతన గృహాలను ప్రారంభించిన వీరమ్మ స్వాతి స్వామి. మంగళవారం దౌల్తాబాద్ మండల పరిధిలోని ఇందుప్రియల్ గ్రామంలో నూతనంగా నిర్మించుకున్న ఇంద్రమ్మ గృహాన్ని ప్రారంభించి లబ్ధిదారులకు వస్త్రాలను పెట్టి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో నిరుపేద కుటుంబాలకు నేటి నుండి సర్వే నిర్వహించి గుడిసెలు లేని గ్రామంగా తీర్చిదిద్దుతానని ఆమె గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఇందిరమ్మ గృహాలతో గ్రామ రుద్రేకలు మారుస్తానని తెలియజేశారు. ప్రజలందరూ సహకరిస్తే గ్రామాన్ని అన్ని విధాలుగా తీర్చిదిద్దుతానని సూచించారు. అంతకుముందు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించి గ్రామపంచాయతీ వద్ద జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పాలకవర్గం గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అమరుల త్యాగ ఫలితమే తెలంగాణ

**తెలంగాణ ఏర్పాటులో బిజెపి పాత్ర కీలకం**

**జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్**

సిద్దిపేట అర్బన్, మే2(ప్రజాజ్యోతి): తెలంగాణ ఉద్యమంలో ఎంతో మంది ఉద్యమకారులు అమరులయ్యారని వారి త్యాగాల ఫలితమే తెలంగాణ ఆవిర్భావమని బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్ అన్నారు. మంగళవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా పార్టీ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ బిల్లుకు సంబంధించి పార్లమెంటులో బిజెపి కీలక పాత్ర వహించిందన్నారు.రాజ్ నాథ్ సింగ్ హైదరాబాదుకు వచ్చి తెలంగాణకు సపోర్టు చేశారని,సుష్మా స్వరాజ్ తెలంగాణ బిడ్డలు చనిపోవద్దని అండగా ఉంటామని చెప్పారని గుర్తు చేశారు.తెలంగాణ ప్రజలు చనిపోతున్నారు బిల్లు పెట్టండి అని చెప్పింది బిజెపియే అన్నారు.నీళ్లు,నిధులు నియామకాల కోసం యువకులు పోరాటం చేశారని, కానీ కాంగ్రెస్ నేతృత్వంలో తిరోగమన దిశలో తెలంగాణ పోతుందని ఆందోళన వ్యక్తపరిచారు.తెలంగాణ తన గొప్పదనం చాటి చెప్పాలంటే బిజెపితోనే సాధ్యమన్నారు.ఈ కార్యక్రమంలో




బిజెపి నాయకులు ఉమారెడ్డి,కాసానగొట్టు సంతోష్,గుండ్ల జనార్ధన్,సుతారి కార్తీక్ ,తాటికొండ శ్రీనివాస్,కెమ్మసారం సంతోష్,సునీల్,కనకరాజు ,మహేందర్, యాదగిరి, వెంకట్రాంరెడ్డి, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**బిఆర్ఎస్ గజ్వేల్ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్‌రెడ్డి**

గజ్వేల్, జూన్ 2(ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గజ్వేల్లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్సీ యాదవరెడ్డితో కలిసి గజ్వేల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బీఆర్ఎస్ పార్టీ జెండా, జాతీయ పతాకాలను ఆవిష్కరించి రాష్ట్ర ప్రజలకు ఆవిర్భావ దినోత్సవ శుభా కాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వం టేరు ప్రతాప్రెడ్డి మాట్లాడుతూ తెలం గాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.2001లో కేసీఆర్ నాయ కత్వం లో ప్రారంభమైన తెలంగాణ ఉద్య మం ప్రజల ఆకాంక్షలకు ప్రతీకగా మారి ప్రత్యేక రాష్ట్ర సాధనకు దారితీసిందన్నారు. మిలియన్ మార్చ్, ఆమరణ నిరాహార దీక్షలు వంటి ఉద్యమాల ద్వారా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఘనత కేసీఆర్కే దక్కుతుందని చెప్పారు. తెలంగాణ రాష్ట్రానికి బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ రక్షణగా నిలుస్తుందని పేర్కొన్నారు.ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత కాళేశ్వరం, మల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్ వంటి ప్రాజెక్టులతో పాటు రైతుబంధు, రైతు బీమా, 24 గంటల ఉచిత విద్యుత్, కళ్యాణలక్ష్మి, ఆసరా పెన్షన్లు, గురుకుల పాఠశాలలు, మిషన్ భగీరథ వంటి పథకాల ద్వారా తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదేనన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ గంగిశెట్టి చందన రవీందర్, వైస్ చైర్పర్సన్ పద్మబాయి నర్సింగరావు, బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# తొగుటలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం



తొగుట, జూన్ 02 (ప్రజాజ్యోతి): తెలంగాణ ప్రజల చిరకాల వాంఛ అయిన స్వరాష్ట్ర ఆవిర్భావ సంబరాన్ని తొగుట మండల వ్యాప్తంగా ఆయా గ్రామాల్లో సర్పంచులు పంచాయతీ కార్యాలయ ఆవరణలో జాతీయ జెండా ఆవిష్కరించి సంబరాలు చేసుకొన్నారు. కాన్గల్ పిఏసిఎస్ చైర్మన్ కే. హరికృష్ణ రెడ్డి, ఎంపిడిఓ నాగేశ్వర్ లు వారి వారి కార్యాలయాల్లో జాతీయ జెండా ఆవిష్కరించారు. స్వరాష్ట్ర సాధనకు కృషి చేసిన నాయకులను, ఉద్యమకారులను, గుర్తు చేసుకొని వారి సేవలను కొనియాడారు.

### కాన్గల్ పిఏసిఎస్ కార్యాలయంలో

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని తొగుట మండల కేంద్రంలో గల కాన్గల్ పిఏసిఎస్ కార్యాలయంలో చైర్మన్ శ్రీ కన్నయ్య గారి హరికృష్ణ రెడ్డి అధ్యక్షతన జెండా ఆవిష్కరణ చేశారు. కేసీఆర్ కృషి ఫలితంగా తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు నడిపి జాతీయ స్థాయిలో తెలంగాణ ప్రాముఖ్యతను చెప్పడం జరిగిందని, తెలంగాణకు జరుగుతున్న నష్టాన్ని వివరించడంలో సఫలీకృతం కావడం వల్లనే తెలంగాణ రాష్ట్ర సాకారం జరిగిందన్నారు.

### చందాపూర్ గ్రామంలో

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా చందాపూర్ గ్రామంలో జాతీయ జెండా ఆవిష్కరించిన గ్రామ సర్పంచ్ చందా లావణ్య స్వామి, అనంతరం మాట్లాడుతూ, ఆరు దశాబ్దాల కలను నిజం చేసిన ఉద్యమకారులకు, తెలంగాణ కోసం ప్రాణాలర్పించిన అమరవీరులకు అశ్రునివాళులు అర్పిస్తున్నామని, మన భాష మన యాస గర్వంగా తలెత్తుకున్న శుభదినాన చందాపూర్ గ్రామ ప్రజలకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతున్నామన్నారు.

### సకల జనుల సామాజిక తెలంగాణ రావాలి

.రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మండలంలోని వెంకట్రావుపేట్ గ్రామం లో అంబేద్కర్ సమతా యూత్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలను నిర్వహించారు. తెలంగాణ తొలిదశ, మలిదశ అమరవీరులను వారి త్యాగాలను స్మరించుకున్నారు. అనంతరం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాలకు పూల మాల వేసి వారి చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా సమతా యూత్ అధ్యక్షుడు కల్లేపు భాస్కర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధాన కార్యదర్శి కల్లేపు భాను చందర్ మాట్లాడుతూ, అంబేద్కర్ సూచించిన బోధించు, సమీకరించి పోరాడు అనే విధానంలో సబ్బండ వర్గాలు, జాతులు ఉద్యమంలో పాల్గొనడం వల్లనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధ్యమైందని, కానీ దాని ప్రతిఫలాలు మాత్రం కొన్ని వర్గాలు, కొంత మంది కుటుంబ సభ్యులకు మాత్రమే అందాయన్నారు. భౌగోలిక తెలంగాణ ఏర్పసైనా, సామాజిక తెలంగాణ ఇంకా రాలేదని, అధికారం సంపదలో అన్ని వర్గాల ప్రజలకు హక్కులను తెచ్చేందుకు ఇంకా

## గ్రామాల్లో జాతీయ జెండా ఆవిష్కరించిన సర్పంచులు, పిఏసిఎస్ చైర్మెన్, ఎంపిడిఓ



పోరాడవలసిన అవసరం ఉందని, సామాజిక తెలంగాణ వస్తేనే బడుగు బలహీన వర్గాలకు సంపదలో, అధికారంలో వాట దక్కుతుందన్నారు.

### నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్ష సాకారం

రాష్ట సాధన కోసం ఎన్నో ఏళ్లుగా పోరాటాలు జరిగినా నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షను కాంగ్రెస్ ప్రభుత్వం సాకారం చేసిందని వెంకట్రావుపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండారు రమేష్ గౌడ్ స్పష్టం చేశారు. మండలం లోని వెంకట్రావుపేట్ గ్రామం లో తెలంగాణ అవతరణ వేడుకలను మంగళవారం కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాల వేసి పార్టీ అధ్యక్షుడు బండారు రమేష్ గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజల అరవై ఏళ్ల ఆకాంక్షలను నెరవేరుస్తూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిందన్నారు. గత పాలకులు రాష్ట్రాన్ని ఒక కుటుంబ ఆస్తిగా మార్చుకుని ప్రజల సంపదనంతా దోచుకున్నారని, కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాల ప్రజల శ్రేయస్సు, సంక్షేమం దిశగా అడుగులు వేస్తూ ప్రజాపాలనను అందిస్తుందన్నారు. అన్ని వర్గాల ప్రజలను పరిపాలనలో భాగస్వామ్యం చేస్తూ అమరవీరుల ఆశయాలను కొనసాగిస్తుందని అన్నారు. రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ పేదరిక నిర్మూలనకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని, ఇందిరమ్మ ఇండ్ల, గృహజ్యోతి, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం లాంటి పథకాలకు రాష్ట్ర ప్రజలకు ఎంతో ఉపయోగ దాయకంగా ఉన్నాయన్నారు.

అమరవీరుల త్యాగాల పలితం తెలంగాణ

### వెంకట్రావుపేట గ్రామ సర్పంచ్ బండారు కవితా స్వామి

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సిద్దిపేట జిల్లా తొగుట మండల కేంద్రంలోని వెంకటరావుపేట గ్రామంలో మంగళవారం సర్పంచ్ బండారు కవిత స్వామి గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న అంబేద్కర్, తెలంగాణ తల్లి విగ్రహాలకు పూలమాలలు వేసి ఉద్యమకారులు, ప్రజా ప్రతినిధులు ఘనంగా నివాళులర్పించారు. జై తెలంగాణ, అమరవీరులకు జోహార్లు అంటూ చేసిన నినాదాలతో చౌరస్తా మార్మోగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బండారు కవిత స్వామి గౌడ్ మాట్లాడుతూ ఎందరో అమరవీరుల త్యాగాలు, సుదీర్ఘ పోరాటాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందన్నారు. నాటి ఉద్యమ స్ఫూర్తిని



గుండెల్లో ఉంచుకుని, రాష్ట్ర ప్రగతికి ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు.

### ఎంపిడిఓ కార్యాలయంలో

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తొగుట మండల ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ నాగేశ్వర్ జాతీయ జెండా ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఎంతో మంది కృషి ఉందని, స్వరాష్ట్రంలో ఎన్నో లక్ష్యాలను సాధించుకున్నామని, ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరువయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆయా గ్రామాల సర్పంచులు చందా లావణ్య స్వామి, బండారు కవితా స్వామి, ఎంపిడిఓ నాగేశ్వర్, కాన్గల్ పిఏసిఎస్ చైర్మన్ కే. హరికృష్ణ, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పంది రాజు, వడ్డే కిష్టయ్య, కొయ్యడ స్వామి చరణ్, ఉపాధ్యక్షుడు బెజ్జనబోయిన అనిల్, వార్డు సభ్యులు కల్లేపు భాను చందర్, నాయకులు జంగపల్లి ఆంజనేయులు, బెజ్జనబోయిన రాములు, వడ్డే నాగరాజు, పోతరాజు రవి, కల్లేపు భాస్కర్, కల్లేపు, రాజు, వడ్డే నర్సింలు, ఉప సర్పంచ్ లచోళ్ల లింగం, గ్రామ కార్యదర్శి రవీందర్, గ్రామ పార్టీ అధ్యక్షులు పులిగారి శివయ్య, నాయకులు డబ్బికారి పెంటోజీ, పిట్ల వెంకటేష్, జహంగీర్, ఎర్రోళ్ల చంద్రం, మిద్దె శ్రీనివాస్, కొక్కొండ సురేష్, పులిగారి నర్సింలు, పాత్కుల బాలేష్, బెజ్జనమైన నవీన్, జూపల్లి జహంగీర్, శంకరయ్య, ఎంగలి రాకేష్, వడ్డె రాములు, నాంపల్లి, రమేష్, అంగన్వాడీ టీచర్లు, ఆశావర్కర్లు డైరెక్టర్లు చెప్యాల నారాయణ రెడ్డి, ఎన్నం మహిపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ ఆత్మకూరి శ్రీకాంత్ యాదవ్, పంచాయతీ సెక్రెటరీ, మహేశ్వరి, బండారు రమేష్ గౌడ్,ఈదుగల్ల కనకయ్య, వడ్డే నందు, ఎర్రోళ్ల అర్జున్, టంకరి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



---

## వారం రోజుల్లో ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేస్తాం

### తొగుట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకు విజయ్ రెడ్డి



తొగుట, జూన్ 02 (ప్రజాజ్యోతి): వచ్చే వారం రోజుల్లో ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేస్తామని తొగుట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకు విజయ్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం మరో కీలక అడుగు వేసిందని, తొగుట మండలంలోని తుక్కాపూర్, తొగుట గోదాముల్లో ధాన్యం నిల్వచేసుకోవడానికి సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమవతి తో మాట్లాడి తొగుట గోదాములో 1500, తుక్కాపూర్ గోదాములో 500 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని నిల్వ చేసుకోవడానికి గోదాములకు అనుమతి ఇప్పించడం జరిగిందన్నారు. గతంలో మాజీ మంత్రి స్వర్గీయ చెరుకు ముత్యంరెడ్డి ముందుచూపుతో కట్టించిన గోదాములు నేడు రైతులకు ఉపయోగ పడుతుండడం హర్షణీయమన్నారు. వారం రోజుల్లో ధాన్యం కొనుగోళ్ళు పూర్తి చేస్తామని తెలిపారు. గోదాములలో ధాన్యం నిల్వ చేసుకోవడానికి అధికారుల నుండి అనుమతులు ఇప్పించిన సందర్భంగా దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకు విజయ్ రెడ్డి లకు రైతులు ధన్యవాదాలు తెలిపారు.

## తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని భావితరాలకు చాటాలి

సిద్ధిపేట, జూన్ 02 , (ప్రజాజ్యోతి): తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలో న్యాయవాదులు పోషించిన పాత్ర మరువలేనిదని జిల్లా అదనపు న్యాయమూర్తి జయప్రసాద్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం సిద్ధిపేట జిల్లా కోర్టు ఆవరణలో నిర్వహించిన వేడుకల్లో ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమంలో న్యాయవాదులు క్రియాశీలకం గా పాల్గొని రాష్ట్ర సాధనకు విశేష కృషి చేశారని గుర్తుచేశారు.సిద్ధిపేట జిల్లాకు చెందిన పలువురు న్యాయవాదులు 'ఛలో ఢిల్లీ' వంటి ఉద్యమ కార్యక్రమాల్లో పాల్గొన్న విషయాన్ని ప్రస్తావించారు. ఉద్యమ సమయంలో నమోదైన కేసుల విషయంలో న్యాయమూర్తులు కూడా సానుకూల దృక్పథంతో వ్యవహరించారని తెలిపారు. నిధులు, నీళ్లు, నియామకాలు అనే లక్ష్యాలతో తెలంగాణ ఉద్యమం ఉధృతంగా సాగిందని పేర్కొన్న ఆయన, రాష్ట్ర సాధన కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరిని స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన అమరుల త్యాగాలను భావితరాలకు తెలియజేయాలని సూచించారు.ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన అనంతరం



సిద్ధిపేటలో జిల్లా కోర్టు ఏర్పాటు కావడం, పరిపాలనా వికేంద్రీకరణకు అవకాశం కలగడం వంటి అనేక సానుకూల మార్పులు చోటుచేసుకున్నాయని తెలిపారు. రాష్ట్ర ఏర్పాటుతో ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు ప్రభుత్వ వ్యవస్థలో పారదర్శకత మరింత మెరుగుపడిందన్నారు.ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు వేముగంటి తరణి, కె. సౌజన్య, కుమారస్వామి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఆసిఫ్ ఇక్బాల్, కోర్టు సిబ్బంది శ్రీహరి, నరహరి, కరుణశ్రీ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కె. రమేష్బాబు, కార్యదర్శి సదానందం, న్యాయవాదులు ప్రతాప్ ప్రకాశ్, ఎస్. జనార్ధన్ రెడ్డి, నగేష్, పల్లెటూరు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం

## జిల్లా కలెక్టర్ హైమావతి

కొండపాక జూన్ 2 (ప్రజా జ్యోతి):జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగంగా కొనసాగుతుందని ఒకపక్క ప్రణాళికతో రైతులకు ఇబ్బంది కలగకుండా ధాన్యం దిగుమతి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కె. హైమావతి తెలిపారు.మంగళవారం సాయంత్రం కొండపాక మండలంలోని ఆధునిక వ్యవసాయ మార్కెట్ గోదాంలో ధాన్యం దిగుమతి ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగంగా కొనసాగుతుందని దిగుమతిలో జాప్యం అవుతున్నందున ఒక పక్క ప్రణాళికతో ఆయా మండలాల వారిగా గోదాంలు, స్థానిక మిల్లులలో దిగుమతి చేస్తున్నట్లు తెలిపారు. కొండపాక గోదాములో కొండపాక మండలంలోని గ్రామాలకు సంబంధించిన గ్రామాల ధాన్యం దిగుమతి జరుగుతుందన్నారు.ఆయా దిగుమతి ప్రాంతాల్లో ఎక్కువ మంది లేబర్ మరియు ఎక్కువ పాయింట్లు అన్ లోడ్ అయ్యేలా చూడాలని స్థానిక అధికారులను ఆదేశించారు. వాతావరణ శాఖ అకాల వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరికలు జారీ జారీ చేసిందని తద్వారా కేంద్రాల్లో ధాన్యాన్ని గన్నిలలో నింపి టార్పాలిన్ తప్పనిసరిగా కప్పి ఉంచాలని రైతులకు సూచించారు. తహసిల్దార్ మల్లికార్జున్ రెడ్డి తదితర అధికారులు ఉన్నారురెవెన్యూ, ఏపీఎం ఇతర శాఖల అధికారులందరూ సమన్వయంతో పనిచేసి రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ధాన్యం దిగుమతి చేయాలని ఆదేశించారు.

# తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చిన సోనియా గాంధీ



గజ్వేల్ జూన్ 02(ప్రజా జ్యోతి:తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చిన తెలంగాణ తల్లి సోనియా గాంధీ అని తీగుల్ గ్రామ మాజీ సర్పంచ్ కప్పర భాను ప్రకాశ్ రావు అన్నారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా తీగుల్ గ్రామ కాంగ్రెస్ శాఖ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ చేయడము జరిగింది.కార్యక్రమాన్ని ఉదేశించి తీగుల్ గ్రామ మాజీ సర్పంచ్ కప్పర భాను ప్రకాశ్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చిన తెలంగాణ తల్లి సోనియా గాంధీ కి కృతజ్ఞతలు తెలిపారు.ఎందరో అమరవీరుల త్యాగాలు, చూసి వారి ఆకాంక్షకు ప్రతిరూపంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకుల మనోధైర్యం ఎలాగైనా సోనియమ్మ తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటిస్తుంది అని స్వంత పార్టీని కూడా రాష్ట్ర నాయకులు ధిక్కార స్వరంతో అడుగగా వారి కృత నిశ్చయానికి తోడుగా అప్పటి యూపీఏ ప్రభుత్వం సోనియమ్మ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించిది అని అన్నారు.సోనియమ్మ చలువే లేకుంటే ఎందరు కెసిఆర్ లు వచ్చిన తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సిద్ధించేది కాదన్నారు.ఇప్పటి రేవంతన్న ప్రజా ప్రభుత్వం ప్రజలకు అండదండలుగా ఉందని ప్రతిపక్షాల కుట్రలు కుతంత్రాలు ఇక చెల్లవు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో చౌదరి కర్నాకర్, వార్డు సభ్యులు బునారి రాజు, బునారి వెంకటేష్, మాజీ వార్డు సభ్యులు సర్దెగాని రాజు,బబ్బూరి బిక్షపతి జంగని ఐలయ్య, వెంకట్ రెడ్డి, రెడ్డి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బట్టు నరసింహ రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు మనోజ్ కుమార్, ఐలాపురం బాబు, కోల్తూరి కార్తీక్ రెడ్డి, గొర్లకాది రమేష్ , బీద బాబు, కొండపాక రమేష్, కాంగ్రెస్ యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు



# దుబ్బాక మున్సిపల్ కమిషనర్ గా మహేష్ కుమార్

## నేడు బాధ్యతల స్వీకరణ



దుబ్బాక ప్రతినిధి , జూన్ 02 (ప్రజా జ్యోతి) : దుబ్బాక మున్సిపాలిటీ నూతన కమిషనర్ గా మహేష్ కుమార్ మంగళ వారం రోజు పదవి బా. ధ్యతలు స్వీకరించారు. గతంలో దుబ్బాక మున్సిపల్ గా పనిచేసిన రమేష్ కుమార్ బదిలీపై తూప్రాన్ వెళ్ళగా వారి స్థానంలో తాలూకా ఎల్లారెడ్డి మున్సిపల్ కమిషనర్ గా నిధులు నిర్వహిస్తున్న మహేష్ కుమార్ దుబ్బాకకు బదిలీపై వచ్చి బాధ్యత స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పాటుపడతానన్నారు. అంతేకాకుండా పారిశుద్ధం , మౌలిక వసతుల కల్పన, ప్రజలకు మెరుగైన సౌకర్యం అందించేందుకు కృషి చేస్తానన్నారు. అనంతరం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మున్సిపల్ కమిషనర్ మహేష్ కుమార్ ను దుబ్బాక కౌన్సిలర్ శాలువాతో సన్మానించి స్వీట్లు పంపిణీ చేశారు.

# అంగన్వాడి కేంద్రంలో విద్యార్థులకు దుస్తులు పంపిణీ

## మార్కెట్ కమిటీ చైర్మన్ ఐలాపురం కనకయ్య

దౌల్తాబాద్, జూన్ 02 ( ప్రజా జ్యోతి) నాలుగో అంగన్వాడి కేంద్రంలో విద్యార్థులకు దుస్తులను పంపిణీ చేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ ఐలపురం కనకయ్య. మంగళవారం మండల కేంద్రంలోని సర్పంచ్ ముచ్చమర్రి అనురాధ రమేష్ తో కలిసి నాల్గవ అంగన్వాడి కేంద్రంలో విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేశారు . అంతకు ముందుగా జాతీయ జెండాను ఆవిష్కరించి రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐసీడీఎస్ శాఖ ఆధ్వర్యంలో అంగన్వాడి విద్యార్థులకు నూతన యూనిఫాంలను పంపిణీ చేశారు. చిన్నారుల విద్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని, అంగన్వాడి కేంద్రాలు పిల్లల సమగ్ర వికాసానికి పునాది వంటివని పేర్కొన్నారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఉచితంగా యూనిఫాంల పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు. పిల్లల వ్యక్తిత్వ వికాసం, క్రమశిక్షణ, సామాజిక విలువల అభ్యాసం అంగన్వాడి దశ నుంచే ప్రారంభమవుతుందని తెలిపారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల స్వామి, తహసీల్దార్ చంద్రశేఖర్ రావు, ఎంపీడీవో అబ్బాలుద్దీన్, ఎంఈఓ గజ్జల కనకరాజు, ఏపీఎం మైపాల్, ఉప సర్పంచ్ ఆది బాలకృష్ణ, అంగన్వాడి



టీచర్ ప్రతిభ, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు,విద్యార్థుల తల్లిదండ్రులు తో పాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.





# ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



నంగునూరు జూన్ 2 (ప్రజా జ్యోతి): మండల పరిధిలోని పాలమాకుల నంగునూరు రాజగోపాల్ పేట్ ముండ్రాయి గ్రామాలతో పాటు పలు గ్రామాలలో మంగళవారం నాడు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు అవతరణ దినోత్సవం సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయాల్లో సర్పంచులు తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ప్రభుత్వ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాను ఎగరవేసి అమరవీరులకు నివాళులర్పించారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పాలమాకుల లో మాజీ ముఖ్యమంత్రి కే సీ ఆర్ మాజీ మంత్రి కన్నీరు హరీష్ రావు చిత్రపటానికి టిఆర్ఎస్ నాయకులు పాలాభిషేకం చేశారు





# ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



మిరుదొడ్డి, జూన్ 2, (ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మిరుదొడ్డి, అక్బర్పేట భూంపల్లి మండల కేంద్రాలతో పాటు మండలాల పరిధిలోని ఆయా గ్రామాల్లో మంగళవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ పంచాయతీలు, విద్యాసంస్థలు, రాజకీయ పార్టీల కార్యాలయాలు, వివిధ శాఖల కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరవీరులను స్మరించుకుంటూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ ప్రాధాన్యతను గుర్తు చేశారు.మిరుదొడ్డి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట తహసీల్దార్ శ్రీనివాస్ జాతీయ జెండాను ఎగురవేసి రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అన్ని రంగాల్లో సాధించిన పురోగతిని ప్రస్తావించారు. ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఇన్చార్జి ఎంపీడీవో శర్మ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి రాష్ట్ర అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో



ముఖ్యమని పేర్కొన్నారు. ఎంఈఓ కార్యాలయం వద్ద ప్రవీణ్బాబు, వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ), ఐకేపీ కార్యాలయం వద్ద ఏపీఎం లక్ష్మీనర్సమ్మ జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ విశిష్టతను వివరించారు. గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట సర్పంచ్ మహేశ్వరి దేవరాజు జాతీయ పతాకాన్ని ఎగురవేసి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారులు, అమరవీరుల త్యాగాలను కొనియాడారు. గాంధీ విగ్రహం వద్ద ఎంపీఓ ఫహీమ్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి మహాత్మా గాంధీ ఆశయాలను స్మరించారు. ఇందిరాగాంధీ విగ్రహం వద్ద మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి



చేయాలని పిలుపునిచ్చారు.మండలంలోని వివిధ గ్రామాల్లో సైతం గ్రామ పంచాయతీ కార్యాలయాలు, సహకార సంఘాలు, వివిధ శాఖల కార్యాలయాల్లో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు. పలుచోట్ల విద్యార్థులు దేశభక్తి గీతాలు ఆలపించగా, సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన అనేది అనేక మంది ఉద్యమకారుల త్యాగ ఫలితమని పేర్కొన్నారు. రాష్ట్ర ఏర్పాటుతో గ్రామీణాభివృద్ధి, వ్యవసాయం, సాగునీరు, విద్య, వైద్యం, సంక్షేమ రంగాల్లో గణనీయమైన పురోగతి సాధించామని తెలిపారు. తెలంగాణ అభివృద్ధి పథంలో మరింత ముందుకు సాగేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. వేడుకల్లో వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది, రాజకీయ నాయకులు, మహిళా సంఘాల సభ్యులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు, యువకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఉత్సాహంగా జరుపుకున్నారు.

# దగాపడ్డ నేలకు విముక్తి కలిపించిన జన నేత కేసీఆర్

## ఏఎంసి మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్

గజ్వేల్ జూన్ 02 (ప్రజా జ్యోతి):తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా అహ్మదీపూర్ గ్రామంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ నేతృత్వంలో రాష్ట్ర అవతరణ వేడుకల్లో భాగంగా పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. గ్రామ పార్టీ అధ్యక్షుడు నిజామోద్దీన్ జెండా ఎగురవేయడం జరిగింది .ఈ సందర్భంగా మాదాసు శ్రీనివాస్ మాట్లాడుతూ అందరికి రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.అసమానతలు, అవమానాలు,అణిచివేతల నుండి తెలంగాణ ప్రజలకు విముక్తి లభించిన రోజు జూన్ 2. అని తెలిపారు.అమరవీరుల త్యాగానికి, తెలంగాణలోని సబ్బండ వర్గాల ఆత్మగౌరవ పోరాటానికి ఫలితం దక్కి 60 ఏళ్ల కల సాకారమైన శుభదినం ఈరోజు అని అన్నారు.తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో అని నినదించి, తన ప్రాణాన్ని పణంగా పెట్టి, ఉద్యమ నాయకుడు కేసీఆర్. తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమాన్ని విజయ తీరాలకు చేర్చిన పర్వదినం అన్నారు.పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రగతి ప్రస్థానానికి కేసీఆర్ నాయకత్వంలో నాంది పడిన చారిత్ర.కేసీఆర్ నేతృత్వంలో 14 ఏళ్ల తెలంగాణ ఉద్యమ పోరులో తొమ్మిదిన్నరేళ్ల ప్రగతి హోరులో తెలంగాణ అభ్యున్నతే ధ్యేయంగా పనిచేసిందని తెలిపారు.తెలంగాణ అస్తిత్వ పరిరక్షణలో, తెలంగాణ ప్రజల సమస్యలు లేవనెత్తడంలో, ప్రజల గొంతుకుగా నిలవడంలో కేసీఆర్ ఆధ్వర్యంలో ఇప్పుడు ఇప్పుడు పనిచేస్తుందని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేళ.. ప్రజలకు సేవ చేయడానికి మరొక్కసారి పునరంకితమవుదామని కేసీఆర్ నేతృత్వంలో ప్రతినబూనుదాం అనివిద్రోహ శక్తుల నుండి మన తెలంగాణను కాపాడుకోవాల్సిన బాధ్యత మన మీద ఉందన్నారు.సాధించిన రాష్టాన్ని ప్రగతి పథంలో నిలిపేందుకు కేసీఆర్ ఆలోచన విధానంతెలంగాణ గతిని మార్చి అద్భుతమైన ప్రగతిని సాధించిందని అన్నారు.తెలంగాణ కైఆయన పోరాటం ఆయన పాలన ఇతర రాష్ట్రాలకు ఆదరణీయం అని పేర్కొన్నారు.తెలంగాణ అంటే కేసీఆర్, కేసీఆర్ అంటే తెలంగాణ అనేలారాష్ట్రాన్ని దేశానికే రోల్ మోడల్గా తీర్చిదిద్దిన మహానేత కేసీఆర్. రాబోయే రోజుల్లో ఈ రాబందుల నుండి చెర నుండి విడిపించ్చేందుకు అందరం మరోసారి పోరాట పటిమ చూపిద్దాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్,రైతుబంధు సమితి మాజీ అధ్యక్షుడు మద్ది రాజిరెడ్డి,సర్పంచ్ బ్యాగారి ప్రభాకర్,మాజీ కో అప్షన్ అహ్మద్, ఉప సర్పంచ్ గోపాల్ రెడ్డి, బాలయ్య, శ్రీనివాస్, రాజు, రాములు, కనకయ్య, బుచ్చిరెడ్డి, రాములు గౌడ్, నాంపల్లి, లింగం,ముత్యం, తదితరులు పాల్గొన్నారు.



# ఏఐలో ప్రత్యక్షమైన హరీష్ రావు

### టెక్నాలజీతో వినూత్న జన్మదిన వేడుకలు

### ఆకట్టుకున్న హరీష్ రావు వర్చువల్ పలకరింపు

### ఆనందంలో అభిమానులు



సిద్దిపేట, జూన్ 02 , (ప్రజాజ్యోతి): మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని అభిమానులు, పార్టీ శ్రేణులు వినూత్నంగా వేడుకలు నిర్వహించారు. హరీష్ రావు ప్రత్యక్షంగా అందుబాటులో లేకపోవడంతో ఆధునిక ఏఐ సాంకేతికతతో ప్రత్యేక ప్రదర్శన ఏర్పాటు చేశారు.ఈ ప్రదర్శనలో హరీష్ రావు స్వయంగా తమతో మాట్లాడుతున్నట్లుగా, ఆత్మీయంగా పలకరిస్తున్నట్లుగా కనిపించడంతో అభిమానులు ఆనందం వ్యక్తం చేశారు. తమ అభిమాన



నాయకుడు కళ్ల ముందే ఉన్నట్టుగా అనిపించిందని పలువురు పేర్కొన్నారు.ఏఐ టెక్నాలజీ ద్వారా ఏర్పాటు చేసిన ఈ ప్రత్యేక కార్యక్రమం జన్మదినోత్సవ వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పార్టీ కార్యకర్తలు, అభిమానులు కేక్ కట్ చేసి, శుభాకాంక్షలు తెలియజేస్తూ సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా హరీష్ రావు ప్రజాసేవలు, తెలంగాణ అభివృద్ధికి ఆయన చేసిన కృషిని గుర్తు చేసుకుంటూ అభిమానులు తమ అభిమానాన్ని చాటుకున్నారు.

# పారిశుద్ధ్య సేవలకు గుర్తింపు



సిద్దిపేట రూరల్ , జూన్ 02 , (ప్రజాజ్యోతి): సిద్దిపేట మండల పరిధిలోని చింతమడక గ్రామంలో ఎన్నో సంవత్సరాలుగా పారిశుద్ధ్య సేవలు అందించిన సఫాయి కార్మికులు మంద మణెమ్మ, పెద్దిగాని జగన్, కుసా జ్యోతి, చెప్యాల శోభలకు ఉద్యోగ విరమణ సందర్భంగా మంగళవారం ఘనంగా సన్మానం నిర్వహించారు.గ్రామ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు జవ్వాజీ మహేష్ కుమార్ తన తండ్రి జవ్వాజీ శంకరయ్య జ్ఞాపకార్థం ఈ సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో, ప్రజల ఆరోగ్య పరిరక్షణలో సఫాయి కార్మికులు చేసిన సేవలు అమూల్యమైనవని ఆయన అన్నారు.గ్రామ ప్రజలు ఆరోగ్యంగా జీవించడానికి పరిశుభ్రత ఎంతో ముఖ్యమని, ఆ పరిశుభ్రతను కాపాడడంలో సఫాయి కార్మికుల పాత్ర మరువలేనిదని కొనియాడారు. వారి సేవలకు గుర్తింపుగా శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మొతుకు లత శంకర్, ఆర్యవైశ్య సంఘం క్యాషియర్ పడకంటి విశ్వనాథం, గ్రామ పెద్దలు, సంఘ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సామాజిక సమతుల్యత పాటించాలి



సిద్ధిపేట అర్బన్ , జూన్ 02 , (ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమకారుల సంఘం సిద్ధిపేట ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని రంగధాంపల్లి చౌరస్తాలోని తెలంగాణ అమరవీరుల స్థూపం, రైతు బజార్ సమీపంలోని అమరవీరుల స్థూపం వద్ద ఉద్యమకారులు నివాళులర్పించారు. అనంతరం జిల్లా ప్రెస్ క్లబ్లో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సంఘం స్టీరింగ్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తొలి, మలి దశ ఉద్యమాల్లో ప్రాణత్యాగం చేసిన అమరులు, ఉద్యమకారులను గుర్తించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అయితే కమిటీ ఏర్పాటులో మరింత సామాజిక సమతుల్యత పాటించి అన్ని సామాజిక వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు.అన్ని జిల్లా కేంద్రాల్లో వివిధ ఉద్యమ వేదికలు, ప్రజా సంఘాలతో అఖిలపక్ష సమావేశాలు నిర్వహించడం ద్వారా నిజమైన ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియ మరింత పారదర్శకంగా, సులభంగా సాగుతుందని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం రూపొందించిన నిబంధనలతో పాటు అదనపు ఆధారాలను కూడా పరిగణనలోకి తీసుకుని వాస్తవ ఉద్యమకారులను గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు.ఉద్యమ కాలంలో అమరుల కుటుంబాలు, ఉద్యమకారుల కుటుంబాలు ఎదుర్కొంటున్న సామాజిక, ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ప్రత్యేక సహాయ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని నిజమైన ఉద్యమకారుల వివరాలను సేకరించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.నియోజకవర్గాల వారీగా అన్ని వర్గాలు, వేదికలకు చెందిన ప్రతినిధులతో స్టీరింగ్ కమిటీలను ఏర్పాటు చేసి క్షేత్రస్థాయి నుంచి ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. ఉద్యమ కాలంలో ప్రభుత్వ,



కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగాలు కోల్పోయిన వారికి తిరిగి ఉపాధి అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఉద్యమ కళాకారులందరికీ సముచిత న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.త్వరలోనే అన్ని వివరాలతో కూడిన వినతిపత్రాన్ని రాష్ట్ర మంత్రి, తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ సభ్యుడు పొన్నం ప్రభాకర్కు అందజేస్తామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు సత్తయ్య, డా. పాపయ్య, తిరుపతి రెడ్డి, కర్రోళ్ల రవిబాబు, ఎ. శ్రీహరి, పోచబోయిన శ్రీహరి యాదవ్, పెద్దిరాజు, బి. చంద్రబాను, ఖమ్మంపల్లి యాదగిరి, డప్పు బాబు, పి. శంకర్, కోమండ్ల విక్రమ్ రెడ్డి, బొమ్మల యాదగిరి, సీనియర్ జర్నలిస్ట్ కూతురు రాజిరెడ్డి, రఘు, కృష్ణ, ఎల్లారెడ్డి, మధు, మిట్టపల్లి స్వరూపతో పాటు వివిధ నియోజకవర్గాలు, మండలాల నుంచి ప్రతినిధులు పాల్గొన్నారు.



# రోడ్డెక్కిన రైతులు

## ధాన్యం బస్తాలకు నిప్పు

## లారీలు రావాలి

## ధాన్యం తరలించాలి

## అధికారుల కాళ్లపై పడి వేడుకున్న రైతులు

## కిలోమీటర్ల మేరకు ట్రాఫిక్ జామ్



సిద్దిపేట అర్బన్, జూన్ 2 (ప్రజాజ్యోతి): రోహిణి కార్తి వచ్చింది మళ్ళీ పంట వేసుకునే సమయం వచ్చింది అయినా ఇంకా వడ్లు కొనుగోలు కేంద్రాల లొనే మిగిలిపోతున్నాయి. లారీలు రప్పించాలి ధాన్యాన్ని తరలించాలి అంటూ సిద్దిపేట అర్బన్ మండలం నాంచార్ పల్లి శివారు రాజీవ్ రహదారిపై రైతులు మంగళవారం నిరసనకు దిగారు. నాంచార్ పల్లి,బక్రి చెప్యాల గ్రామాలకు చెందిన రైతులు రోడ్డుపైకి చేరుకొని రోడ్డు మీద దాన్యం బస్తాలు వేసి నిప్పు పెట్టి రోడ్డు కు అడ్డంగా కట్టెలు పెట్టారు. సిద్దిపేట నుండి హైదరాబాద్ వెళ్లే ప్రధాన రహదారి కావడంతో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోవడంతో వాహనదారులు చాలా సమయం నిరీక్షించాల్సి వచ్చింది. విషయం తెలుసుకున్న స్థానిక తహసిల్దార్ పోలీస్ సిబ్బంది అక్కడికి చేరుకొని రైతులను సముదాయించే ప్రయత్నం చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను తీసుకువచ్చి నెలలు గడుస్తున్న ఇప్పటివరకు లారీలు వచ్చి తీసుకు పోలేదని వర్షం వచ్చే అవకాశం ఉండడంతో దాన్యం తడిసిపోతుందని అధికారుల ముందు రైతులు తమ గోడు వెళ్ళబోసుకున్నారు. అధికారుల కాళ్లపై పడి మొక్కి ధాన్యాన్ని తరలించేటట్టుగా చూడాలని వేడుకున్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మంత్రి కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి తిరిగి అదే దారిలో వస్తారని తమ గోడు వింటారని రైతులు రోడ్డుపైకి దిగి నిరసన తెలిపినట్లు పలువురు చర్చించుకోవడం కనిపించింది. స్థానిక అధికారుల హామీతో రైతులు ధర్నా విరమించారు.



# ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ పంపిణీ

నంగునూర్ జూన్ 2(ప్రజా జ్యోతి):నంగునూరు మండల పరిధిలోని గట్ల మల్యాల సంతోష్ నగర్ గ్రామంలలో మంగళవారం నాడు ఉపాధి హామీపని చేస్తున్న కూలీలకు నాయకులు వంగ రాజేశ్వర్ రెడ్డి కలిసి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఎండ తీవ్రత ఎక్కువ ఉన్నందున కూలీలు ఎండ తీవ్రతకు గురికాకుండా ఉండేందుకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యమే ముఖ్యమని, ఎండల సమయంలో ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవా లని సూచించారు.రైతులు, కార్మికుల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ కృషి అన్నారు.ప్రజల సమస్య ల పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ తిప్పని రమేష్ మాజీ ఉపసర్పంచ్ ప్రకాష్ రెడ్డి మాజీ ఎంపీటీసీ ఓజాల్ సంతోష్ నగర్ సర్పంచ్ సరోజన నాయక్ గారు నాయకులు గ్రామ పెద్దలు, రైతులు, ఉపాధి హామీ కూలీలు,



మహిళలు, యువకులు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# ప్రజల ముంగిట సంక్షేమ ఫలాలు

### త్యాగాల తెలంగాణ నుంచి అభివృద్ధి తెలంగాణ దిశగా

### సిద్దిపేటలో ఘనంగా రాష్ట్ర అవతరణ వేడుకలు

### జాతీయ పతాకావిష్కరణ చేసిన మంత్రి పొన్నం





సిద్ధిపేట, జూన్ 02 , (ప్రజాజ్యోతి): అమరవీరుల త్యాగాలతో సాధించిన తెలంగాణ నేడు అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సిద్దిపేట డిగ్రీ కళాశాల మైదానంలో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించిన మంత్రి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.దాశరథి చెప్పిన నా తెలంగాణ కోటి రత్నాల వీణ నేడు అభివృద్ధి రాగాలు పలుకుతోందని, కాళోజీ కలలుగన్న ప్రజల తెలంగాణను ప్రజాపాలన ప్రభుత్వం మరింత సమానత్వం, ప్రగతి దిశగా తీసుకెళ్తోందని తెలిపారు.ప్రభుత్వం మార్చి 6 నుంచి జూన్ 12 వరకు అమలు చేస్తున్న 99 రోజుల ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక ద్వారా గ్రామస్థాయి వరకు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన అమరవీరుల కుటుంబాలను మంత్రి ఘనంగా సన్మానించి వారి సేవలను స్మరించుకున్నారు. అనంతరం వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అభివృద్ధి, సంక్షేమ ప్రదర్శనలను సందర్శించి అధికారులకు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి, పోలీస్ కమిషనర్ రష్మీ సాధన పెరుమాళ్, అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.





### బంజారు కుంట, పటేల్ కుంట ప్రాంతాల్లో

## అక్రమంగా చెట్ల నరికివేత



దౌల్తాబాద్, జూన్ 02: (ప్రజా జ్యోతి) బజార్ కుంట పటేల్ కుంట ప్రాంతాలలో అక్రమంగా చెట్ల నరికివేత పై గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. మండల పరిధిలోని ముత్తంపేట్ గ్రామ పరిధిలోని బంజారు కుంట, పటేల్ కుంట ప్రాంతాల్లో తుమ్మ, వేప చెట్లను అక్రమంగా నరికివేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనపై గ్రామంలో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది.ఈ అక్రమ నరికివేత వెనుక గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ల హస్తం ఉందని కొందరు గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఇద్దరూ కుమ్మక్కై గ్రామ సంపదను దుర్వినియోగం చేస్తున్నారని వారు విమర్శిస్తున్నారు. అయితే ఇవి ప్రస్తుతం స్థానికుల ఆరోపణలుగా మాత్రమే ఉన్నాయని గమనించాలి.ఈ విషయంపై ఫారెస్ట్ అధికారి, ఎంఆర్ఓ ఇరిగేషన్ శాఖ అధికారులు తక్షణమే స్పందించి విచారణ చేపట్టి అవసరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ ఘటనను అత్యంత ప్రాధాన్యంగా తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.ఒకవేళ అధికారులు స్పందించకపోతే జిల్లా కలెక్టర్, డీఎఫ్ఓ ఫిర్యాదు చేస్తామని గ్రామస్తులు హెచ్చరించారు.ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణ కోసం హరితహారం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో, ఉన్న చెట్లను అక్రమంగా నరికివేయడం గ్రామ పర్యావరణానికి తీవ్ర నష్టం కలిగిస్తుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు.అదే సమయంలో ఈ వ్యవహారంలో వార్డు మెంబర్లకు ఎలాంటి సంబంధం లేదని, తమకు ఈ నరికివేతపై ఎటువంటి సమాచారం లేదని వారు స్పష్టం చేశారు. అలాగే గ్రామ సభలో కూడా ఈ విషయంపై ఎటువంటి తీర్మానం జరగలేదని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తోడంగి రాజు, తొడంగి స్వామి, జంగం స్వామి, ముత్యాల రాజయ్య, తొడంగి ఆంజనేయులు, గడ్డమీది గణేష్, పంచం శ్రీనివాస్, ముత్యాల మురళి, జంగం బాలయ్య, తోడంగి పెద్ద యాదగిరి, తొడంగి కిష్టయ్య, జంగం పెంటయ్య, బండి స్వామి, పంచం కనకరాజు, కొండెం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ గృహాలకు భూమి పూజ

### మార్కెట్ కమిటీ చైర్మన్ ఐలాపురం కనకయ్య

దౌల్తాబాద్, జూన్ :(ప్రజా జ్యోతి) ఇంద్రమ్మ గృహాలకు భూమి పూజ చేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ ఐలాపురం కనకయ్య. మంగళవారం మండల కేంద్రంలోని ఇల్లు లేని నిరుపేదలకు సర్పంచ్ ముచ్చమరి అనురాధ రమేష్ తో కలిసి ఇందిరమ్మ గృహాలకు భూమి





పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దౌల్తాబాద్ మండల కేంద్రంలోని గుడిసెలు లేని గ్రామంగా తీర్చిదిద్దే బాధ్యత తీసుకుంటామని వారు తెలియజేశారు. దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో దౌల్తాబాద్ మండల కేంద్రాన్ని గుడిసెలు లేని గ్రామంగా చూడాలన్నదే తమ ధ్యేయమని తెలియజేశారు ఎవరైనా ఇండ్లు లేని నిరుపేదలు ఉన్నట్టయితే తమ దృష్టికి తీసుకురావాలని వెంబడే వారికి ఇందిరమ్మ గృహాలను మంజూరు చేసి నిర్మాణం చేపించే బాధ్యత తామే తీసుకుంటామని సూచించారు. సర్పంచ్ అనురాధ రమేష్ మాట్లాడుతూ మండల కేంద్రంలోని నిరుపేద కుటుంబాలు ఇందిరమ్మ గృహాలు నిర్మించుకోలేని స్థితిలో ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే వారికి తామే దగ్గర ఉండి ఇందిరమ్మ గృహాలను నిర్మాణం చేసి లబ్ధిదారులకు అందజేసే బాధ్యత తామే తీసుకుంటామని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పడాల రాములు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల స్వామి, ఉప సర్పంచ్ ఆది బాలకృష్ణ, తోపాటు గ్రామపంచాయతీ పాలకవర్గం తో పాటు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

